(1) B, D  (2) A, C  (3) A, D  (4) A, B



www.sakshieducation.com

39. Arrange the following in descending order basing on their numbers.

(A) Number of central microtubules in a cilium

(B) Number of radial spokes in a flagellum

(C) Number of nuclei found in a mature sieve tube cell

(D) Number of peripheral microtubles in a flagellum

ఈ క్రింది వాటిని వాటి సంఖ్యల ఆధారముగా అవరోహణాక్రమములో అమర్చుము.

(A) ఒక శైలిక నిర్మాణములో కనిపించే కేంద్రస్థ సూక్ష్మనాళికల సంఖ్య

(B) ఒక కశాభములో ఉండే వ్యాసార్థ పోచల సంఖ్య

(C) ఒక పరిపక్వత చెందిన చాలనీనాళ కణములోని కేంద్రకముల సంఖ్య

(D) ఒక కశాభములోని పరిధీయ సూక్ష్మనాళికల సంఖ్య

(1) DBCA (2) DBAC (3) CABD (4) ACDB

40. Arrange the following compounds formed in respiration based on their C-atoms in ascending order

(I) Pyruvic acid (II) $\alpha$-ketoglutaric acid

(III) Citric acid (IV) Malic acid

శ్వాసక్రియలో ఏర్పడిన ఈ క్రింది సంయోగికాల C-పరమాణువుల సంఖ్యననుసరించి ఆరోహణాక్రమములో అమర్చండి.

(I) పైరూవిక్ ఆమ్లము (II) $\alpha$-కీటోగ్లుటారిక్ ఆమ్లము

(III) సిట్రికామ్లము (IV) మాలిక్ ఆమ్లము

Identify correct answer

సరియైన సమాధానము గుర్తించుము

(1) IV, I, II, III (2) I, IV, II, III (3) I, II, IV, III (4) I, IV, III, II

**Rough Work**



www.sakshieducation.com

Set Code
**L2**

**C**

# ZOOLOGY

41. Match List I with List II

| List - I | | List - II | |
|---|---|---|---|
| (A) | Stomochord | (I) | *Hirudinaria* |
| (B) | Botryoidal tissue | (II) | *Dentalium* |
| (C) | Captacula | (III) | *Balanoglossus* |
| (D) | Rhabdites | (IV) | *Dugesia* |
| | | (V) | *Pinctada* |

సరైన వాటిని జతపరచండి.

| పట్టిక - I | | పట్టిక - II | |
|---|---|---|---|
| (A) | స్టోమోకార్డ్ | (I) | హైరుడినేరియా |
| (B) | బోట్రియాయిడల్ కణజాలం | (II) | డెంటాలియం |
| (C) | కాప్టాక్యులా | (III) | బెలనోగ్లాసస్ |
| (D) | రాబ్డయిట్‌లు | (IV) | డుగేసియా |
| | | (V) | పింక్టాడా |

The correct answer is

ఇది సరియైన సమాధానం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | III | II | V | I |
| (2) | I | II | IV | III |
| (3) | III | I | II | IV |
| (4) | I | III | II | V |

42. The following organs appeared for the first time in amphibians
(1) Syrinx, urinary bladder and cloaca
(2) Tympanum, sternum and lacrimal glands
(3) Harderian glands, sebacious glands and lacrimal glands
(4) Furcula, four chambered heart and palate

ఈ క్రింది నిర్మాణాలు మొదటిసారిగా ఉభయచరాలలో కన్పించాయి.
(1) శబ్దిని, మూత్రాశయము, అవస్కరము
(2) కర్ణభేరి, ఉరోస్థి, లాక్రిమల్ గ్రంథులు
(3) హార్డేరియన్ గ్రంథులు, చర్మవసాగ్రంథులు, లాక్రిమల్ గ్రంథులు
(4) ఫర్కులా, నాలుగు గదుల గుండె, తాలువు (అంగిలి)



www.sakshieducation.com

43. Assertion (A): In side-wise-lash movement, a flagellate moves forward due to effective stroke of flagellum

Reason (R): Flagellum becomes comparatively soft so as to offer least resistance to water in propulsive stroke

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation for (A)
(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation for (A)
(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true

నిశ్చితం (A): కశాభ పార్శ్వతోపుడు చలనంలో కశాభ ప్రభావక దెబ్బ వలన ఫ్లాజెల్లేట్ ముందుకు కదులుతుంది.

కారణం (R): ప్రొపల్సివ్ దెబ్బనందు కశాభం తులనాత్మకంగా మృదువుగామారి నీటికి అతితక్కువ నిరోధం కలిగేట్లుగా మారుతుంది.

(1) (A) మరియు (R) రెండూ సరైనవి మరియు (A) కి (R) సరైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరైనవి కాని (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) సరైనది కాని (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు కాని (R) సరైనది

---

44. The aquatic weed which is popularly called terror of Bengal is

(1) *Erythroxylum* (2) *Eichhornia* (3) *Echinus* (4) *Echidna*

ఈ నీటి కలుపు మొక్కను టెర్రర్ ఆఫ్ బెంగాల్‌గా వ్యవహరిస్తారు.

(1) ఎరిత్రోక్సైలం (2) ఐకోర్నియా (3) ఎఖైనస్ (4) ఎకిడ్నా

---

45. Rhabditiform larva performs extra intestinal migration through different organs in the body of man. Arrange them in the correct sequence

(A) Liver (B) Hepatic portal vein
(C) Heart (D) Post caval vein
(E) Lungs (F) Pulmonary arteries
(G) Alveoli (H) Intestine

రాబ్డిటీఫార్మ్ డింభకం మానవుని వివిధ అవయవాల ద్వారా బాహ్యాంత్ర వలసను చూపిస్తుంది. ఆ అవయవాలను సరైన క్రమములో అమర్చుము.

(A) కాలేయము (B) కాలేయ నిర్వాహక సిర
(C) హృదయము (D) పరమహా సిర
(E) ఊపిరితిత్తులు (F) పుపుస ధమనులు
(G) వాయుకోశాలు (H) ప్రేగు

(1) D-A-B-E-F-C-H-G (2) B-A-D-C-F-E-G-H
(3) E-F-A-C-B-D-G-H (4) A-B-D-F-C-G-E-H



www.sakshieducation.com

46. Study the following events related to Na and K voltage-gated channels and find the incorrect combination

| S.No | Channel | Gate | Resting Phase | Depolarised | Repolarised | Hyperpolarized | Speed of response |
|---|---|---|---|---|---|---|---|
| A | Na | Activation gate | Closed | Open | Open | Closed | Fast |
| B | Na | Inactivation gate | Open | Open | Open | Closed | Slow |
| C | K | Activation gate | Closed | Closed | Open | Open | Slow |

కింది వాటిని చదివి Na, K వోల్టేజ్ గేటెడ్ చానళ్ళకు సంబంధించి సరైనది కాని అంశాలను గుర్తించండి.

| వ. సం. | ఛానెల్ | గేటు | విరామ స్థితి | విధృవణం | పున: ధృవణం | అధి విధృవణం | అనుక్రియా వేగం |
|---|---|---|---|---|---|---|---|
| A | Na | ఏక్టివేషన్ గేటు | మూసుకొని | తెరచు కొని | తెరచు కొని | మూసు కొని | వేగంగా |
| B | Na | ఇనాక్టివేషన్ గేటు | తెరచు కొని | తెరచు కొని | తెరచు కొని | మూసు కొని | నెమ్మదిగా |
| C | K | ఏక్టివేషన్ గేటు | మూసు కొని | మూసు కొని | తెరచు కొని | తెరచు కొని | నెమ్మదిగా |

(1) A (2) B (3) C (4) A, C

47. In the female cockroach the anterior wall, roof and floor of genital pouch are formed respectively by the following abdominal sterna of
(1) 7th, 8th and 9th segments (2) 8th, 7th and 9th segments
(3) 9th, 8th and 7th segments (4) 8th, 9th and 7th segments

ఆడ బొద్దింకలో జననాశయం పూర్వాంతపు గోడ, పైకప్పు, అడుగు గోడలు వరుసగా ఈ ఉదర ఖండితాల ఉర:ఫలకాలచే ఏర్పడతాయి.
(1) 7వ, 8వ, 9వ ఖండితాలు (2) 8వ, 7వ, 9వ ఖండితాలు
(3) 9వ, 8వ, 7వ ఖండితాలు (4) 8వ, 9వ, 7వ ఖండితాలు

48. Chilomicrons are
(1) Micelles covered by a protein coat
(2) Droplets along with triglycerides
(3) Triglycerides along with monosaccharides
(4) Glycerol droplets formed in intestine after digestion of fats

కైలో మైక్రాన్‌లు అంటే
(1) ప్రోటీన్ ఆవరించబడిన మైసిల్లేలు
(2) ట్రైగ్లిజరైడ్‌లతో కూడిన బిందువులు
(3) మోనోశాకరైడ్‌లతో కూడిన ట్రైగ్లిజరైడ్‌లు
(4) క్రొవ్వులు జీర్ణమవగా పేగులో ఏర్పడిన గ్లిజరాల్ బిందువులు



www.sakshieducation.com

49. Study the following and identify the incorrect statements
(I) Muscles of the iris and ciliary body are the smooth muscles of mesodermal origin
(II) Slow and sustained involuntary contractions of smooth muscles are called spasms
(III) Quiscent mononucleate myogenic cells of skeletal muscles are called pericytes
(IV) The skeletal muscle fibre is multi nucleate and is a syncitium
క్రింది అంశాలను అధ్యయనం చేసి తప్పుగా ఇవ్వబడిన వాటిని గుర్తించండి.
(I) కంటి తారక, శైలికాదేహ కండరాలు మధ్యస్త్వచజనిత నునుపు కండరాలు
(II) నునుపు కండరాలు మెల్లగా, అవిచ్ఛిన్నంగా జరిపే దీర్ఘకాల సంకోచాలను స్పాసమ్స్ అంటారు
(III) రేఖిత కండరాలలోని చర్యారహిత, ఏకకేంద్రక మయోజెనిక్ కండర తంతువులు కణాలను పెరిసైట్స్ అంటారు.
(IV) రేఖిత కండర బహుకేంద్రక, సిన్షిషియల్ నిర్మాణాలు
(1) I, IV (2) II, IV (3) III, IV (4) I, III

50. Identify the incorrect statements
(I) Members of Gastropoda exhibit 'torsion'
(II) Aristotle lantern is present in heart urchins
(III) Anthozoans are polyploid forms
(IV) Diplopoda includes centipedes
ఈ క్రింది వానిలో సరికాని వాఖ్యలను గుర్తించండి.
(I) గాస్ట్రోపోడా జీవులు 'మెలిక'ను ప్రదర్శిస్తాయి
(II) అరిస్టాటిల్ లాంతరు హార్ట్ అర్చిన్‌లలో ఉంటుంది
(III) ఆంథోజోవా జీవులు పాలిప్ రూపంలో ఉంటాయి
(IV) శతపాదులను డిప్లోపాడాలో చేర్చారు
(1) II, III (2) III, IV (3) II, IV (4) I, II

51. Read the following statements
(A) Adam's apple in man is formed by thyroid cartilage
(B) The maximum volume of air a person can breath in after forced expiration is vital capacity
(C) About 20-25 percentage of $CO_2$ is transported as carbamino haemoglobin
(D) Pneumotaxic centre lies in pons
క్రింది అంశాలు అధ్యయనం చేయండి.
(A) మానవునిలో ఆడమ్స్ ఏపిల్‌ను థైరాయిడ్ మృదులాస్థి ఏర్పరుస్తుంది.
(B) బలవంతపు నిశ్వాసం తర్వాత పీల్చగల గాలి గరిష్ట పరిమాణం వైటల్ సామర్థ్యం.
(C) సుమారు 20-25 శాతం $CO_2$ కార్బమినో హీమోగ్లోబిన్‌గా రవాణా అవుతుంది.
(D) న్యూమోటాక్సిక్ కేంద్రం పాన్స్‌లో ఉంటుంది.
Identify the correct statements
పై అంశాలలో సరైన అంశాలు
(1) A (2) A, B (3) A, B, C (4) A, B, C, D



www.sakshieducation.com

52. Study the following statements with reference to drugs and choose the incorrect one
(I) Barbiturates cause sleeplessness
(II) Opioids are obtained from the leaves of *Erythroxylum coca*
(III) Morphine is a very effective sedative and pain killer
(IV) Cocaine is obtained from Indian hemp plant
మాదక ద్రవ్యాలకు సంబంధించి ఈ క్రింది అంశాలను అధ్యయనం చేసి సరికాని దానిని ఎంపిక చేయండి.
(I) బార్బిటురేట్‌లు నిద్రహారిణులు
(II) ఎరిత్రోజైలం కోకా యొక్క ఆకుల నుండి ఒపియోడ్స్‌ను సంగ్రహిస్తారు.
(III) మార్ఫిన్ చాల సమర్ధమైన మత్తుమందు మరియు బాధ నుండి ఉపశమనం కల్గిస్తుంది.
(IV) భారత హెంప్ మొక్క నుండి కొకైన్ సంగ్రహిస్తారు.
(1) I, II, III (2) II, III, IV (3) I, III, IV (4) I, II, IV


53. Assertion (A) : Monkey acts as a reservoir host for the parasite that causes African sleeping sickness
Reason (R) : Reservoir host lodges the infective stages of the parasite, when the primary host is not available
(1) Both (A) and (R) are correct and (R) is the correct explanation for (A)
(2) Both (A) and (R) are correct but (R) is not the correct explanation to (A)
(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true
నిశ్చితం (A) : ఆఫ్రికన్ అతినిద్రా వ్యాధిని కల్గించే పరాన్నజీవికి కోతి ఆశయ అతిథేయిగా వ్యవహరిస్తుంది.
కారణం (R) : ప్రాథమిక అతిథేయి దొరకనప్పుడు ఆశయ అతిథేయి పరాన్నజీవి యొక్క సాంక్రమిక దశలకు ఆశ్రయమిస్తుంది.
(1) (A) మరియు (R) రెండూ సరైనవి మరియు (A) కి (R) సరైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరైనవి కాని (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) సరైనది మరియు (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు కాని (R) సరైనది

54. Study the following statements with reference to nervous system in *Periplanata*
(I) The brain is mainly a sensory and an endocrine centre
(II) All thoracic ganglia supply nerves to the parts of their respective segments only
(III) Sixth abdominal ganglion is the largest of all the abdominal ganglia
(IV) Frontal ganglion is connected to the ingluvial ganglion by a recurrent nerve
పెరిప్లానేటా నాడీ వ్యవస్థకు సంబంధించిన కింది అంశాలు పరిశీలించండి.
(I) మెదడు ముఖ్యమైన జ్ఞాన, అంతస్రావక కేంద్రం.
(II) వక్షనాడీ సంధుల నుంచి ఏర్పడిన నాడులు ఆయా ఖండిత భాగాలకు మాత్రమే సరఫరా అవుతాయి.
(III) ఉదర నాడీ సంధులన్నింటిలోనూ ఆరవ ఉదరనాడీ సంధి చాల పెద్దది.
(IV) లలాటికా, ఇంగ్లువియల్ నాడీ సంధులను రికరెంట్ నాడి కలుపుతుంది.
From the above identify the correct statements
పై వాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.
(1) II, IV (2) II, III (3) I, III (4) I, IV




www.sakshieducation.com

55. Which of the following is correct with reference to population growth




ఈ క్రింది వాటిలో జనాభివృద్ధికి సంబంధించి సరైనది.






www.sakshieducation.com

56. In renal tubules aldosterone increases
(1) Absorption of $K^+$, $H^+$ and elimination of $Na^+$, $H_2O$
(2) Absorption of $Na^+$, $H_2O$ and elimination of $K^+$, $PO_4^{--}$
(3) Absorption of $Na^+$, $H_2O$, $K^+$, $PO_4^{--}$
(4) Elimination of $Na^+$, $H_2O$, $K^+$, $PO_4^{--}$

వృక్కనాళికలలో ఆల్డోస్టిరోన్ ఈ ప్రక్రియలను అధికం చేస్తుంది.
(1) $K^+$, $H^+$ ల శోషణ, $Na^+$, $H_2O$ ల విసర్జన
(2) $Na^+$, $H_2O$ ల శోషణ, $K^-$, $PO_4^{--}$ ల విసర్జన
(3) $Na^+$, $H_2O$, $K^+$, $PO_4^{--}$ ల శోషణ,
(4) $Na^+$, $H_2O$, $K^+$, $PO_4^{--}$ ల విసర్జన

57. Read the following about pollution and identify the correct matching combinations

| | LIST - I | LIST - II | LIST - III |
|---|---|---|---|
| (A) | Chernobyl | Accidental leakage | Radio active wastes |
| (B) | Elnino effect | Global warming | Causing climatic changes |
| (C) | Chloroflоro carbons | Ozone degradation | Flurorine atoms released |
| (D) | Snow blindness | UV-B Radiation | Inflammation of cornea |

కాలుష్యానికి సంబంధించిన ఈ క్రింది వాటిని అధ్యయనం చేసి సరైన జతల సమాధానాన్ని గుర్తించండి.

| | జాబితా - I | జాబితా - II | జాబితా - III |
|---|---|---|---|
| (A) | చెర్నోబిల్ | ప్రమాదవశాత్తు జరిగిన లీకేజి | రేడియో ధార్మిక పదార్థాలు |
| (B) | ఎల్‌నినో ప్రభావం | భూతాపం | వాతావరణ మార్పులు కలుగును |
| (C) | క్లోరోఫ్లోరో కార్బన్‌లు | ఓజోన్ క్షీణత | ఫ్లోరిన్ పరమాణువుల విడుదల |
| (D) | దృష్టి మనక బారడం | UV-B కిరణాలు | కార్నియా దెబ్బతినడం |

(1) A, C (2) A, D (3) A, B, D (4) B, D

Rough Work



www.sakshieducation.com

58. Match the following

| | | | |
|---|---|---|---|
| (A) | Interferons | (I) | $F_{ab}$ |
| (B) | Paratope | (II) | Inflammatory mediators |
| (C) | Interleukins | (III) | Antiviral proteins |
| (D) | Histamine | (IV) | White blood cells |
| | | (V) | Anticoagulant |

కింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (A) | ఇంటర్ ఫెరాన్‌లు | (I) | $F_{ab}$ |
| (B) | పారాటోప్ | (II) | ఉజ్వలన మధ్యవర్తిత్వాలు |
| (C) | ఇంటర్ ల్యూకిన్‌లు | (III) | ఏంటివైరల్ ప్రొటీన్‌లు |
| (D) | హిస్టమిన్ | (IV) | తెల్లరక్తకణాలు |
| | | (V) | స్కందన నిరోధకం |

The correct answer is

ఇది సరియైన సమాధానం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | III | I | II | IV |
| (2) | III | I | IV | II |
| (3) | III | IV | V | II |
| (4) | III | II | IV | V |

59. During fertilisation, zona pellucida is dissolved by

(1) Hyaluronidase
(2) Hyaluronic acid
(3) Renin
(4) Acrosin

ఫలదీకరణ సమయంలో జోనా పెల్యూసిడాను కరిగింపజేసేది.

(1) హయాలురోనిడేజు
(2) హయాలురోనిక్ ఆమ్లం
(3) రెనిన్
(4) ఏక్రోసిన్

**Rough Work**



www.sakshieducation.com

60. Choose the correct statements with regard to human respiration
(A) Inspiration is facilitated by the contraction of phrenic and internal inter-costal muscles
(B) Healthy human can inhale or exhale about 2000 to 3000 ml of air per minute
(C) Functional residual capacity represent the volume of left out air in lungs after expiration
(D) Total lung capacity is the total volume of air that could be accomodated in the lungs after forced inspiration

మానవ శ్వాసక్రియకు సంబంధించిన సరైన అంశాలు గుర్తించండి.
(A) ఉచ్ఛ్వాసక్రియ మధ్యచ్ఛద కండరాలు, అంతర పర్శుకాంతర కండరాలు సంకోచించడం వల్ల జరుగుతుంది.
(B) ఆరోగ్యవంతుడైన మానవుడు నిముషానికి 2000 నుంచి 3000 మి.లీ గాలిని ఉచ్ఛ్వాసించడం లేదా నిశ్వసించడం జరుగుతుంది.
(C) సాధారణ నిశ్వాసం తర్వాత ఊపిరితిత్తులలో మిగిలిఉన్న గాలి ఘనపరిమాణమే క్రియాత్మక అవశేష సామర్థ్యం
(D) బలవంతపు ఉచ్ఛ్వాసం తర్వాత ఊపిరితిత్తులలో అమరిన గాలి మొత్తం ఘనపరిమాణమే పూర్ణ శ్వాస సామర్థ్యం.

(1) A, C (2) B, D (3) C, D (4) A, B

61. 9% of Hardy-Weinberg population of 800 individual are recessive. How many of this population are heterozygous.

800 జీవులు గల హార్డీ-వీన్‌బర్గ్ జనాభాలో 9% జీవులు అంతర్గతాలు. ఈ జనాభాలో గల విషమ యుగ్మజ జీవులు.

(1) 336 (2) 392 (3) 372 (4) 362

62. Assertion (A) : In dializer, the plasma proteins of the blood cannot be filtered, but molecules like urea, uric acid, creatinine and ions can be filtered

Reason (R) : The cellophane membrane, used in the dializer is permeable to macromolecules, but impermeable to micromolecules

(1) Both (A) and (R) are true (R) is the correct explanation for (A)
(2) Both (A) and (R) are true (R) is not the correct explanation to (A)
(3) (A) is true, but (R) is false
(4) (A) is false, but (R) is true

నిశ్చితం (A) : డయలైజర్‌లో ప్లాస్మాప్రొటీన్‌లు వడపోతకు గురికావు. కానీ, యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటినిన్, అయాన్‌లు వడపోయబడతాయి.

కారణం (R) : డయలైజర్‌లో వాడే సెల్లోఫేన్ త్వచం, స్థూల అణువులకు పారగమ్యంగానూ, సూక్ష్మఅణువులకు అపారగమ్యంగానూ ఉంటుంది.

(1) (A), (R) లు సరైనవి. (A) కి (R) సరైన వివరణ
(2) (A), (R) లు సరైనవి. (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) సరైనది, కానీ (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు, కాని (R) సరైనది



www.sakshieducation.com

63. Assertion (A): The renal fluid becomes increasingly concentrated when it flows down in the descending limb of loop of Henle towards inner medulla, but its concentration decreases in the ascending limb when it flows towards the cortex

Reason (R) : The descending limb of the loop of Henle water is reabsorbed; the ascending limb is impermeable to water but salts are absorbed.

(1) Both (A) and (R) are true (R) is the correct explanation to (A)
(2) Both (A) and (R) are ture (R) is not the correct explanation to (A)
(3) (A) is true, but (R) is false
(4) (A) is false, but (R) is true

నిశ్చితం (A): వృక్కద్రవం, హెన్లీశక్యపు అవరోహినాళిక ద్వారా లోపలి దవ్వ వైపు ప్రవహించేటప్పుడు, దాని గాఢత పెరుగుతూ ఉంటుంది. తిరిగి ఆరోహినాళిక ద్వారా వల్కలం వైపు ప్రవహించేటప్పుడు దాని గాఢత తగ్గుతూ ఉంటుంది.

కారణం (R): హెన్‌లీ శిక్యపు అవరోహినాళికలో నీటి పునఃశోషణ జరుగుతుంది. ఆరోహినాళిక నీటికి అపార గమ్యంగాను లవణాలకు పారగమ్యంగాను ఉంటుంది.

(1) (A), (R) లు సరైనవి. (A) కి (R) సరైన వివరణ
(2) (A), (R) లు సరైనవి. (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) నిజం, కానీ (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు, కాని (R) సరైనది

---

64. Identify the correct sequence of blood coagulation
(A) Activation of prothrombin
(B) Formation of prothrombin activator
(C) Formation of blood clot
(D) Conversion of fibrinogen to fibrin

రక్తస్కంధన క్రియలో సరైన వరుసక్రమాన్ని గుర్తించండి.
(A) ప్రోత్రాంబిన్ క్రియాశీలమవ్వడం
(B) ప్రోత్రాంబిన్ ఉత్తేజితం ఏర్పడటం
(C) రక్తపుగడ్డ ఏర్పడటం
(D) ఫైబ్రినోజన్ ఫైబ్రిన్‌గా మారడం

(1) B-D-A-C (2) B-A-D-C (3) A-D-C-B (4) A-B-C-D

**Rough Work**

B D C A



www.sakshieducation.com

Set Code
L2

C

65. Read the following and find the correct statements
(A) Mid brain, pons varoli and medulla oblongata are together called the brain stem
(B) Paracoels are connected to the diacoel through the iter
(C) The regulation centres of heart beat, respiration, swallowing, cough etc. are located in medulla oblongata
(D) Cerebellum is also called the gyroscope of the body

కింది అంశాలను చదివి, వాటిలో సరైన వాటిని గుర్తించండి.
(A) మధ్యమెదడు, పాన్స్‌వరోలీ, మజ్జాముఖంలను కలిపి మెదడు మూలంగా పేర్కొంటారు.
(B) పార్శ్వకుహరాలు ఐటర్ ద్వారా డయాసీల్‌తో కలపబడి ఉంటాయి.
(C) హృదయ స్పందన, శ్వాసక్రియ, మింగటం, దగ్గు మొదలైన వాటి నియంత్రణ కేంద్రాలు మజ్జాముఖంలో ఉంటాయి.
(D) అనుమస్తిష్కాన్ని దేహపు గైరోస్కోప్ అని కూడా అంటారు.

(1) A, B, C (2) A, C, D (3) B, C, D (4) A, B, D

---

66. Choose two correctly paired sets from the following

| | SET - I | SET - II | SET - III |
|---|---|---|---|
| (A) | Sphenoid bone | Keystone bone | Cranium |
| (B) | Acromion process | Collar bone | Scapula |
| (C) | Xiphoid process | Breast bone | Thorax |
| (D) | Odontoid process | Atlas | Cervical Vertebra |

కింద జతపరచబడిన వాటిలో రెండు సరైన వాటిని గుర్తించండి.

| | జాబితా - I | జాబితా - II | జాబితా - III |
|---|---|---|---|
| (A) | స్ఫినకీయ సేవకం | కీలకమైన ఎముక | కపాలం |
| (B) | అక్రోమియన్ కీలితం | కాలర్ ఎముక | అంసఫలకం |
| (C) | జిఫాయిడ్ కీలితం | వక్ష ఎముక | వక్షం |
| (D) | ఒడంటాయిడ్ కీలితం | శీర్షధరం | గ్రీవకశేరుకం |

(1) A, D (2) B, D (3) B, C (4) A, C

Rough Work



www.sakshieducation.com

67. Match the following

| SET - I | SET - II |
|---|---|
| (A) Hyperthyroidism | (I) Myxedema |
| (B) Hyposecretion of glucocorticoids | (II) Addison's disease |
| (C) Hypothyroidism | (III) Increased metabolic rate |
| (D) Hyperparathyroidism | (IV) Cushing's syndrome |
| | (V) Kidney stones |

కింది వాటిని జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| (A) హైపర్ థైరాయిడిజమ్ | (I) మిక్సిడిమా |
| (B) గ్లూకోకార్టికాయిడ్‌ల అల్పస్రావత | (II) అడిసన్స్ వ్యాధి |
| (C) హైపోథైరాయిడిజమ్ | (III) జీవక్రియారేటు పెరుగుదల |
| (D) హైపర్ పారాథైరాయిడిజమ్ | (IV) కుషింగ్స్ సిండ్రోమ్ |
| | (V) మూత్రపిండంలో రాళ్ళు |

The correct answer is

ఇది సరియైన సమాధానం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | III | II | I | V |
| (2) | III | IV | I | II |
| (3) | I | IV | III | II |
| (4) | I | II | III | V |

68. Study the following with regard to spermatogenesis

(a) Spermatogonia (b) Secondary spermatocyte
(c) Spermatogonial stem cells (d) Primary spermatocyte
(e) Spermatid

శుక్రజననానికి సంబంధించిన వాటిని అధ్యయనం చేయండి.

(a) శుక్రమాతృకలు (b) ద్వితీయ స్పెర్మాటోసైటు
(c) శుక్రమాతృక మూలకణాలు (d) ప్రాథమిక స్పెర్మాటోసైటు
(e) స్పెర్మాటిడ్

Arrange them in the correct sequence

పై వాటిని సరయిన వరుసక్రమంలో అమర్చండి.

(1) c-d-b-a-e (2) c-a-d-b-e (3) a-b-c-d-e (4) c-d-a-b-e

**Rough Work**

c d a b e



www.sakshieducation.com

69. Choose the correct statements regarding genetic disorders
   (I) Turner's female is a result of aneuploidy
   (II) Tritanopia is a sex linked recessive disorder
   (III) Haemophilia C follows criss cross pattern of inheritance
   (IV) Sickle cell anaemia is due to mutation of alleles in chromosome 11

   జన్యు అపస్థితులకు సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి.
   (I) టర్నర్ స్త్రీ ఎనియూప్లాయిడీ ఫలితంగా ఏర్పడును
   (II) ట్రైటనోపియా లింగ సహలగ్న అంతర్గత అపస్థితి
   (III) హీమోఫీలియా C అడ్డదిడ్డ (criss cross) అనువంశికతను చూపును.
   (IV) 11 వ క్రోమోసోములో గల యుగ్మవికల్పకాలలో జరిగే ఉత్పరివర్తనం వల్ల కొడవలి కణ రక్తహీనత కలుగును.

   (1) I, IV  (2) II, III  (3) I, III  (4) II, III

---

70. Assertion (A): According to Genic Balance Theory, the karyotype with A A -XO in *Drosophila* is sterile female
   Reason (R): Y-chromosome in *Drosophila* lacks male determining factor
   (1) Both (A) and (R) are true (R) is the correct explanation for (A)
   (2) Both (A) and (R) are ture (R) is not the correct explanation for (A)
   (3) (A) is true, but (R) is false
   (4) (A) is false, but (R) is true

   నిశ్చితం (A): జన్యుతులన సిద్ధాంతం ప్రకారం డ్రోసోఫిలా లో A A -XO ఈగలు వంధ్య స్త్రీ జీవులు.
   కారణం (R): డ్రోసోఫిలా Y - క్రోమోజోములో పుష్కనిర్ధారిత కారకం ఉండదు.
   (1) (A) మరియు (R) సరైనవి. (A) కి (R) సరైన వివరణ
   (2) (A) మరియు (R) సరైనవి. కాని (A) కి (R) సరైన వివరణ కాదు
   (3) (A) సరైనది కానీ (R) సరైనది కాదు
   (4) (A) సరైనది కాదు, కాని (R) సరైనది

**Rough Work**



www.sakshieducation.com

71. Choose the correct combination among the following

| S.No | Column - I | Column - II | Column - III |
|---|---|---|---|
| I | Thomas Malthus | Principles of populations | Phenomenon of gradualism |
| II | Paul Kammarer | *Proteus anguinus* | Inheritance of somatic character |
| III | Hugo de Vries | *Oenothera lamarckiana* | Synthetic theory of evolution |
| IV | Bernard Kettlewell | *Biston betularia* | Industrial melanism |

కింది వాటిలో సరయిన మేళవింపులు గుర్తించండి.

| వ.సం. | జాబితా - I | జాబితా - II | జాబితా - III |
|---|---|---|---|
| I | థామస్ మాల్థస్ | ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్స్ | క్రమానుగతంగా మారే దృగ్విషయం |
| II | పాల్ కామరర్ | ప్రొటియస్ ఏంగ్వినస్ | దైహిక లక్షణాల అనువంశికత |
| III | హ్యూగో డీవ్రీస్ | ఈనోథీరా లామార్కియానా | జీవ పరిణామ సంశ్లేషిత సిద్ధాంతం |
| IV | బెర్నార్డ్ కెటిల్‌వెల్ | బిస్టన్ బెట్యులేరియా | పారిశ్రామిక శ్యామల లక్షణం |

(1) I, IV (2) II, IV (3) I, III (4) II, III

---

72. Assertion (A) : The milk of transgenic cow, Rosie, was nutritionally more balanced than normal cow milk

Reason (R) : $\alpha$-1 antitrypsin is a biological product produced by transgenic animals

(1) Both (A) and (R) are true (R) is the correct explanation for (A)
(2) Both (A) and (R) are true (R) is not the correct explanation for (A)
(3) (A) is true, but (R) is false
(4) (A) is false, but (R) is true

నిశ్చితం (A) : జన్యుపరివర్తిత ఆవు, రోసీ యొక్క పాలు సాధారణ ఆవుపాల కంటే పోషకపరంగా ఎక్కువ సమతుల్యమైనవి.

కారణం (R) : $\alpha$-1 ఏంటీట్రిప్సిన్ జన్యుపరివర్తిత జంతువు ద్వారా సృష్టించబడిన జీవ ఉత్పత్తి.

(1) (A) మరియు (R) రెండూ సరైనవి. (A) కి (R) సరైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరైనవి. (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) సరైనది. కాని (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు. కాని (R) సరైనది

**Rough Work**



www.sakshieducation.com

| Set Code |
|---|
| L2 |

C

73. Match the following with regard to ECG

| | wave/interval of ECG | | Clinical interference |
|---|---|---|---|
| (A) | Prolonged Q-T interval | (I) | Fast beating of the heart |
| (B) | Tall T-wave | (II) | Block of conduction through bundle of His |
| (C) | Shortened P-R interval | (III) | Hypothyroidism |
| (D) | Variation in QRS interval | (IV) | Enlarged atria |
| | | (V) | Hyperkalemia |

ECG కి సంబంధించిన కింది వాటిని జతపరచండి.

| | ECG తరంగం / అంతరం | | క్లినికల్ అన్వయాలు |
|---|---|---|---|
| (A) | ఎక్కువ సేపు ఉండే Q-T అంతరం | (I) | వేగవంతమయిన హృదయ స్పందనాలు |
| (B) | ఎత్తయిన T-తరంగం | (II) | బండిల్ ఆఫ్ హిస్ ద్వారా జరిగే ప్రసరణ వహనంలో అవరోధాలు |
| (C) | తక్కువగా ఉండే P-R అంతరం | (III) | హైపోథైరాయిడిజం |
| (D) | QRS సంక్లిష్టంలో వైవిధ్యాలు | (IV) | పెరిగిన కర్ణిక |
| | | (V) | హైపర్‌కాలీమియా |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | V | IV | II | I |
| (2) | II | IV | V | I |
| (3) | III | V | II | I |
| (4) | III | V | I | II |

74. The number of taxa present within a particular area or an ecosystem is

(1) α - Diversity (2) β - Diversity

(3) γ - Diversity (4) δ - Diversity

ఒక నిర్దిష్ట ప్రాంతం లేదా జీవావరణ వ్యవస్థలో ఉన్న టాక్సా

(1) α - వైవిధ్యం (2) β - వైవిధ్యం

(3) γ - వైవిధ్యం (4) δ - వైవిధ్యం

Rough Work



www.sakshieducation.com

75. Assertion (A) : In-situ conservation is an ideal conservation strategy for Biodiversity
Reason (R) : It maintains recovering populations in the surroundings where they have developed their distinctive properties.
(1) Both (A) and (R) are correct and (R) is the correct explanation to (A)
(2) Both (A) and (R) are correct and (R) is not correct explanation to (A)
(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true

నిశ్చితం (A): జీవవైవిధ్య సంరక్షణలో 'సహజస్థాన' (In-situ) సంరక్షణ ఉత్తమ విధానం.
కారణం (R): ఈ సంరక్షణ వల్ల కోలుకుంటున్న జనాభాలు, వాటి ప్రత్యేక లక్షణాలు పొందిన సహజ ఆవాసాలలోనే రక్షించబడతాయి.
(1) (A) మరియు (R) రెండూ సరియైనవే మరియు (A) కి (R) సరైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరియైనవే కాని (A) కి (R) సరైన వివరణ కాదు
(3) (A) సరైనది కాని (R) సరైనది కాదు
(4) (A) సరైనది కాదు కాని (R) సరైనది

---

76. Identify the correct match between list I and list II

| List - I | List - II |
|---|---|
| (A) Pisiform bone | (I) Ruminents |
| (B) Fibrous cartilage | (II) Wrist bone |
| (C) Hyaline cartilage | (III) Intervertebral discs |
| (D) OS-cardis | (IV) Larynx |
| | (V) Pinna |

సరైన వాటిని జతపరచండి.

| పట్టిక - I | పట్టిక - II |
|---|---|
| (A) పిసిఫామ్ ఎముక | (I) నెమరువేసే జంతువులు |
| (B) తంతుయుత మృదులాస్థి | (II) మణికట్టు ఎముక |
| (C) కాచాభ మృదులాస్థి | (III) అంతర కశేరుక చక్రికలు |
| (D) ఆస్ కార్డిస్ | (IV) స్వర పేటిక |
| | (V) చెవి దొప్ప |

The correct answer is
సరియైన సమాధానం

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (1) | II | III | IV | I |
| (2) | V | II | I | IV |
| (3) | IV | III | II | I |
| (4) | V | II | III | IV |



www.sakshieducation.com

77. Statement (S): White Adipose tissue is predominant in infants and has several small lipid droplets and numerous mitochondria

Reason (R) : White fat is metabolically less active

(1) Both (S) and (R) are correct (R) is the correct explanation to (S)

(2) Both (S) and (R) are correct (R) is not the correct explanation to (S)

(3) (S) is correct but (R) is incorrect

(4) (S) is not correct but (R) is correct

నిశ్చితం (S) : శిశువులలో ఉండే తెలుపు ఎడిపోజ్ కణజాలంలో అనేకచిన్న కొవ్వు బిందువులు, మైటోకాండ్రియాలు ఉంటాయి.

కారణం (R) : తెలుపు కొవ్వు జీవక్రియల్లో తక్కువ క్రియాశీలంగా ఉండును.

(1) (S) మరియు (R) రెండూ సరియైనవే మరియు (R), (S) కు సరైన వివరణ

(2) (S) మరియు (R) రెండూ సరియైనవే కాని (R), (S) కు సరైన వివరణ కాదు

(3) (S) సరియైనది కాని (R) సరైనది కాదు

(4) (S) సరియైనది కాదు కాని (R) సరియైనది

---

78. Parents of ammocaete larva show

| | |
|---|---|
| (1) Paired fins | (2) Placoid scales |
| (3) Catadromous migration | (4) Anadromous migration |

అమ్మోసీట్ లార్వా యొక్క జనకులు ఈ లక్షణాన్ని చూపును.

| | |
|---|---|
| (1) ద్వంద్వ వాజాలు | (2) ప్లాకాయిడ్ పొలుసులు |
| (3) కెటాడ్రోమస్ వలస | (4) ఎనాడ్రోమస్ వలస |

---

Rough Work



www.sakshieducation.com

79. Study the following and identify the correct match

| | Scientific name | Common name | Character |
|---|---|---|---|
| (I) | *Draco* | Flying lizard | Cleidoic egg |
| (II) | *Bungarus* | Pond snake | Poisonous |
| (III) | *Ptyas* | Rat snake | Non-poisonous |
| (IV) | *Vipera russelli* | Chain viper | Non-poisonous |

ఈ క్రింది వాటిలో సరియైన జతను గుర్తించండి.

| | శాస్త్రీయ నామము | సాధారణ నామము | లక్షణం |
|---|---|---|---|
| (I) | డ్రాకో | ఎగిరే బల్లి | క్లిడాయిక్ గుడ్డు |
| (II) | బంగారస్ | నీరు కట్ట | విష సర్పము |
| (III) | ట్యాస్ | జెర్రి గొడ్డు | విషరహిత సర్పము |
| (IV) | వైపరా రసెల్లి | గొలుసు రక్తపింజరి | విషరహిత సర్పము |

(1) II, III (2) III, IV (3) I, III (4) I, IV

80. The modified cell organelle involved in the formation of cilia and flagellum

(1) Golgi complex (2) Centriole
(3) Stigma (4) Nucleolus

శైలిక మరియు కశాభము ఏర్పరచడంలో తోడ్పడిన రూపాంతరము చెందిన కణాంగం.

(1) గాల్జీ సంక్లిష్టం (2) తారావత్కేంద్రం
(3) స్టిగ్మా (4) కేంద్రకాంశం

**Rough Work**



www.sakshieducation.com

Set Code **L2**

**C**

## PHYSICS

81. 60 g of ice at 0 °C is mixed with 60 g of steam at 100 °C. At thermal equilibrium, the mixture contains (Latent heats of steam and ice are 540 cal $g^{-1}$ and 80 cal $g^{-1}$ respectively, specific heat of water = 1 cal $g^{-1}$ $°C^{-1}$)

(1) 80 g of water and 40 g of steam at 100 °C

(2) 120 g of water at 90 °C

(3) 120 g of water at 100 °C

(4) 40 g of steam and 80 g of water at 0 °C

0 °C వద్ద గల 60 గ్రాముల మంచును, 100 °C వద్దగల 60 గ్రాముల నీటి ఆవిరితో కలిపారు. ఉష్ణ సమతాస్థితి వద్ద మిశ్రమము కలిగి ఉండునవి. (నీటి ఆవిరి మరియు మంచు గుప్తోష్ణాలు వరుసగా 540 cal $g^{-1}$ మరియు 80 cal $g^{-1}$. నీటి విశిష్టోష్ణం 1 cal $g^{-1}$ $°C^{-1}$)

(1) 100 °C వద్ద 80 గ్రాముల నీరు మరియు 40 గ్రాముల నీటి ఆవిరి

(2) 90 °C వద్ద 120 గ్రాముల నీరు

(3) 100 °C వద్ద 120 గ్రాముల నీరు

(4) 0 °C వద్ద 80 గ్రాముల నీరు మరియు 40 గ్రాముల నీటి ఆవిరి

---

82. Two metal rods of same length and same material conduct a given amount of heat in 8 seconds, when they are joined end to end. But when they are joined in parallel, the time taken to conduct the same amount of heat under same conditions is

ఒకే పదార్థంతో చేయబడి, ఒకే పొడవు గల రెండు లోహపు కడ్డీలను ఒకదాని చివరికొనకు రెండవదాని మొదటికొనను జతపరచిన, 8 సెకన్లలో వహనం ద్వారా ఇచ్చిన ఉష్ణంను ప్రసరించినది. రెండు లోహపు కడ్డీలను సమాంతరంగా జతపరచినపుడు, అదే పరిస్థితులలో అంతే ఉష్ణశక్తి వహనం ద్వారా ప్రసరించుటకు పట్టుకాలం

(1) 4 s (2) 2 s (3) 16 s (4) 1 s

---

83. A Carnot refrigirator absorbs heat from water at 0 °C and gives it to a room at 27 °C. When it converts 2 kg of water at 0 °C into ice at 0 °C, the work done is (Latent heat of fusions of ice = $333 \times 10^3$ J $kg^{-1}$)

ఒక కార్నో శీతలీకరణ యంత్రం 0 °C వద్ద గల నీటి నుండి ఉష్ణాన్ని శోషించుకొని, 27 °C వద్ద గల గదికి సరఫరా చేస్తుంది. అయితే ఆ యంత్రం 0 °C వద్ద గల 2 kg నీటిని 0 °C వద్ద గల మంచుగా మార్చుటకు చేయవలసిన పని (మంచు గుప్తోష్ణం $333 \times 10^3$ J $kg^{-1}$)

(1) $25 \times 10^3$ J (2) $82 \times 10^3$ J (3) $65.87 \times 10^3$ J (4) $92.52 \times 10^3$ J

Rough Work



www.sakshieducation.com

84. A metal bar of mass 1.5 kg is heated at atmospheric pressure. Its temperature is increased from 30 °C to 60 °C. Then the work done in the process is
(Volume expansion coefficient of the metal = $5\times10^{-5}$ °C$^{-1}$
Density of the metal = $9\times10^{3}$ kg m$^{-3}$
Atmospheric pressure = $1\times10^{5}$ Pa)
వాతావరణ పీడనం వద్ద 1.5 kg ద్రవ్యరాశి గల ఒక లోహపు కడ్డీని వేడిచేసారు. అందువలన లోహపు కడ్డీ ఉష్ణోగ్రత 30 °C నుండి 60 °C కు పెరిగితే, జరిగిన పని
(లోహపు ఘన పరిమాణ వ్యాకోచ గుణకం = $5\times10^{-5}$ °C$^{-1}$
లోహ సాంద్రత = $9\times10^{3}$ kg m$^{-3}$
వాతావరణ పీడనం = $1\times10^{5}$ Pa)
(1) $25\times10^{-3}$ J (2) $2.5\times10^{-3}$ J (3) $12.5\times10^{-3}$ J (4) $1.25\times10^{-3}$ J

85. The r.m.s speed of hydrogen gas molecules at a certain temperature is 200 ms$^{-1}$. If the absolute temperature of the gas is doubled and the hydrogen gas dissociates into atomic hydrogen, then the r.m.s speed will become
ఒక ఉష్ణోగ్రత వద్ద హైడ్రోజన్ వాయు అణువుల r.m.s వడి 200 ms$^{-1}$. వాయువు పరమ ఉష్ణోగ్రతను రెట్టింపు చేసినపుడు మరియు హైడ్రోజన్ వాయువు హైడ్రోజన్ పరమాణువులుగా విడిపోయినపుడు వాటి r.m.s వడి
(1) 200 ms$^{-1}$ (2) 400 ms$^{-1}$ (3) 600 ms$^{-1}$ (4) 800 ms$^{-1}$

86. A train approaching a railway crossing at a speed of 180 kmh$^{-1}$ sounds a short whistle at a frequency 600 Hz, when it is 400m away from the crossing. The speed of sound in air is 340 ms$^{-1}$. The frequency of the sound heard by a person standing on a road perpendicular to the track at a distance of 300 m from the crossing is
ఒక రైలు, ఒక రైల్వే క్రాసింగ్‌ను 180 kmh$^{-1}$ వడితో సమీపిస్తూ, క్రాసింగ్‌కు 400m దూరంలో ఉన్నపుడు 600 Hz పౌనఃపున్యం గల చిన్న ఈలను వేసింది. గాలిలో ధ్వని వేగం 340 ms$^{-1}$. క్రాసింగ్ గుండా రైలు పట్టాలకు లంబంగా 300 m దూరంలో గల రోడ్డుపై నిలబడి ఉన్న ఒక వ్యక్తి వినే ధ్వని పౌనఃపున్యం
(1) 680 Hz (2) 480 Hz (3) 40 Hz (4) 50 Hz

87. The transverse displacement of a string clamped at both ends is given by $y(x,t) = 0.06\sin\left(\frac{2\pi x}{3}\right)\cos 60\pi t$, where $x$ and $y$ are in m and t in s. The length of the string is 1.5m and its mass is $3\times10^{-2}$ kg. The tension developed in the string is
రెండు చివరల బిగించియున్న ఒక తంత్రి తిర్యక్ స్థానభ్రంశాన్ని $y(x,t) = 0.06\sin\left(\frac{2\pi x}{3}\right)\cos 60\pi t$ తో సూచిస్తున్నారు. ఇక్కడ $x, y$ లు m లలో t ని s లో ఉన్నవి. ఆ తంత్రి పొడవు 1.5 m మరియు ద్రవ్యరాశి $3\times10^{-2}$ kg. ఆ తంత్రిలో ఏర్పడు తన్యత
(1) 81 N (2) 162 N (3) 90 N (4) 180 N



www.sakshieducation.com

88. A convex lens is made of a glass of refractive index 1.5. The radius of curvature of each of its surfaces is 20 cm. Then the ratio of the power of the lens when placed in air to its power when immersed inside a liquid of refractive index 1.25 is

ఒక కుంభాకార కటకాన్ని 1.5 వక్రీభవన గుణకం గల గాజుతో తయారు చేసారు. దీని రెండు ఉపరితలాల ఒక్కొక్కదాని వక్రతా వ్యాసార్థం 20 cm. గాలి యందు ఉంచినపుడు కటక సామర్థ్యానికి మరియు 1.25 వక్రీభవన గుణకం గల ద్రవంలో ముంచినపుడు దాని సామర్థ్యానికి గల నిష్పత్తి

(1) 2 : 5 (2) 5 : 2 (3) 3 : 2 (4) 2 : 3

89. In a single slit diffraction experiment the first minimum for red light of wavelength 6600 Å coincides with the first maximum for other light of wavelength $\lambda$. The value of $\lambda$ is

ఒంటి చీలికా వివర్తన ప్రయోగంలో 6600Å తరంగదైర్ఘ్యంగల ఎరుపు కాంతికి ఏర్పడే మొదటి కనిష్ఠము, $\lambda$ తరంగ దైర్ఘ్యం గల మరొక కాంతితో ఏర్పడే మొదటి గరిష్ఠంతో ఏకీభవిస్తుంది. అయితే $\lambda$ విలువ

(1) 2200 Å (2) 3300 Å (3) 4400 Å (4) 5000 Å

90. An inclined plane making an angle 30° with the horizontal is placed in a uniform horizontal electric field of 100 $Vm^{-1}$. A particle of mass 1kg and charge 0.01 C is allowed to slide down from rest from the top of the inclined plane. If the coefficient of friction is 0.2, the particle reaches the bottom of the inclined plane in 1 second. Then the length of the inclined plane is (Acceleration due to gravity = 10 $ms^{-2}$)

క్షితిజ సమాంతరంతో 30° కోణం చేస్తున్న వాలుతలంను 100 $Vm^{-1}$ గల సమాంతర ఏకరీతి విద్యుత్ క్షేత్రంలో ఉంచారు. 1kg ద్రవ్యరాశి, 0.01 C ఆవేశంగల ఒక కణాన్ని విరామ స్థితి నుండి వాలుతలంపై భాగం నుండి జారవిడిచారు. ఘర్షణ గుణకం 0.2 గల వాలుతలం అడుగుభాగాన్ని ఆ కణం 1 సెకనులో చేరితే వాలు తలము పొడవు (గురుత్వ త్వరణం = 10 $ms^{-2}$)

(1) 1.245 m (2) 1.323 m (3) 1.151 m (4) 1.172 m

91. A pendulum bob of mass 80 mg and carrying a charge of $4\times10^{-8}$ C is at rest in a horizontal uniform electric field 20000 $Vm^{-1}$. The tension in the thread of the pendulum and the angle it makes with the vertical are (Acceleration due to gravity = 10 $ms^{-2}$)

80 mg ద్రవ్యరాశి, $4\times10^{-8}$ C ఆవేశం గల లోలక గోళం, 20000 $Vm^{-1}$ తీవ్రత గల ఒక సమాంతర ఏకరీతి విద్యుత్ క్షేత్రంలో విరామస్థితిలో ఉన్నది. లోలకం తాడులోని తన్యత మరియు లంబంతో తాడుచేసే కోణంలు (గురుత్వ త్వరణం = 10 $ms^{-2}$)

(1) $8\sqrt{2}\times10^{-4}$N, 45° (2) $8\times10^{-4}$N, 60°

(3) $6\sqrt{2}\times10^{-4}$N, 30° (4) $6\times10^{-4}$N, 37°

Rough Work



www.sakshieducation.com

92. The capacity of an isolated sphere of radius 9 cm is C. When it is connected to an earthed concentric thin hollow sphere of radius R, the capacity becomes 10 C. Then the value of R is

9 cm వ్యాసార్థం గల ఒక వియుక్త గోళం యొక్క కెపాసిటి C. దీనిని భూమికి సంధానించబడిన R వ్యాసార్థము గల మరొక పలుచని గుల్లగోళంలో ఏక కేంద్రముగా ఉంచినపుడు కెపాసిటి 10 C అయితే R విలువ

(1) 9 cm (2) 10 cm (3) 90 cm (4) 100 cm

---

93. A thunder cloud and the earth's surface may be regarded as a pair of charged parallel plates separated by a distance h and the capacitance of the system is C. When a flash of mean current 'i' occurs for a time duration 't', the electric field strength between the cloud and earth is reduced by

ఉరుముతున్న మేఘం మరియు భూమిలను h దూరంలో గల ఆవేశపూరిత రెండు సమాంతర పలకలుగా భావించాం. ఈ వ్యవస్థ కెపాసిటి C. i సగటు విద్యుత్ ప్రవాహంతో, t కాలంపాటు మెరుపు వెలువడినపుడు మేఘానికి, భూమికి మధ్య గల విద్యుత్ క్షేత్ర తీవ్రతలో తగ్గుదల

(1) $\frac{it}{C}$ (2) $Cit$ (3) $\frac{it}{Ch}$ (4) $\frac{Cit}{h}$

---

94. Three resistors of resistances 100 Ω, 200 Ω and 400 Ω are connected in series with a cell of emf 7.8 V and negligible internal resistance. A voltmeter of resistance 200 Ω connected across the two resistors 200 Ω and 400 Ω separately reads $V_1$ and $V_2$ respectively. Then $V_2 - V_1$ is equal to

100 Ω, 200 Ω మరియు 400 Ω నిరోధములు గల 3 నిరోధకాలను 7.8 V విద్యుత్చాలక బలం మరియు విస్మరించదగ్గ అంతర్నిరోధం గలిగిన ఒక ఘటానికి శ్రేణిలో కలిపారు. 200 Ω నిరోధం గల ఒక వోల్టు మీటరును 200 Ω మరియు 400 Ω ల నిరోధకాలకు విడివిడిగా కలిపినపుడు అవి క్రమముగా, $V_1$ మరియు $V_2$ రీడింగులను సూచిస్తే $V_2 - V_1$ విలువ

(1) 4.4 V (2) 3.3 V (3) 2.2 V (4) 1.1 V

---

95. A uniform thin constantan wire of resistance 'R' is bent like a circle. P and Q are two points on the wire such that the arc PQ subtends an angle $\theta$ at the centre. Effective resistance between P and Q is

